AMAR CHITRA KATHA
TINKLE

# ది అనఫీషియల్ ఉస్తాద్

CDSL
INVESTOR PROTECTION FUND TRUST




ఉస్తాద్ గారు, మీరు మీ ఆర్థిక విద్యను ఏ పాఠశాలలో అభ్యసించారు?
మంత్రివర్యా, మాయావులు నాకు దైవికమైన దూరదృష్టిని ప్రసాదించారు. ఇది లాభనష్టాలను ఏ తప్పూ లేకుండా అంచనా వేయడానికి సహాయపడుతుంది.
చాలా అరుదైన ప్రతిభే! అయితే, నేను మిమ్మల్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ సమావేశాలలో ఎప్పుడూ చూడలేదు.
ఓహ్, నేను అధికారిక సభ్యుడిని కాను, స్వతంత్ర సలహాదారుడిని.
అయితే ఆర్థిక సలహాలు ఇవ్వడానికి మీకు అర్హత, అధికార హోదా రెండూ లేవు.
మంత్రివర్యా, సంఖ్యల విషయంలో నేను నిజంగా మాంత్రికుడిని! కావాలంటే నన్ను ఏదైనా అడగండి... అడగండి!
సరే, ఈ అడవిలో ఎన్ని దోమలు ఉన్నాయో మీరు చెప్పగలరా?
పటాక్!
ఇదేమి చెత్త ప్రశ్న?
దానికి సమాధానం ఎవ్వరూ చెప్పలేరు— ఉస్తాద్ జ్ఞాని కూడా కాదు.
మహారాజా, మీకు నాకు వంద బంగారు నాణాలు ఇస్తే, నేను చెప్పగలను.
ఇదిగో తీసుకో, ఇప్పుడు చెప్పు.
ఈ అడవిలో మొత్తం 87,56,943 దోమలు ఉన్నాయి.




ఉస్తాద్ గారి లానే, చాలా మంది మోసగాళ్లు సరైన అర్హత, లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ లేకుండా ఆన్లైన్లో ఆర్థిక సలహాలు ఇస్తారు, దానివల్ల పెట్టుబడిదారులను తప్పుదారి వైపు లేదా మోసపూరిత పథకాల వైపు నడిపిస్తారు. వాళ్ళ సలహాలను నమ్మే ముందు ఎప్పుడూ వాళ్ళు ఎవరు అన్న వివరాలను ధృవీకరించుకోండి. అప్రమత్తంగా ఉండటంతో, మరియు అవగాహనతో 'స్కామ్ను ఓడించండి'!



# యాక్టివిటీ

మీ ఆర్థిక ప్రణాళికలో మీకు సహాయం చేయడానికి ముగ్గురు పెట్టుబడి సలహాదారులు మిమ్మల్ని సంప్రదించారు. అయితే, వారిలో ఒకరు మాత్రమే నమ్మదగినవారు మరియు మీరు ఎలాంటి మోసాలకు గురవకుండా లావాదేవీని పూర్తిచేయగలరు.
వారు ఎవరో గుర్తించగలరా



**మిస్టర్ పీయుష్**

- ఒక ప్రముఖ పెట్టుబడి సంస్థలో మేనేజర్ అని చెప్పుకుంటాడు.
- తన 'సెబీ' రిజిస్ట్రేషన్ వివరాలను తరువాత అందిస్తానని చెబుతాడు
- పరిమిత ఆఫర్' వ్యవధిలో మాత్రమే అందుబాటులో ఉన్న ఉత్తేజింపచేసే పథకాల గురించి చెబుతాడు
- మీరు ఆ ఆఫర్‌ను మిస్ కాకూడదని చెప్పుతూ తొందరపెడతాడు



**సుమన్ శర్మ**

- మీ ప్రాంతంలో ఆర్థిక సలహాదారుగా పనిచేస్తున్నారు.
- పెట్టుబడి రంగంలో 20 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకుంటున్నారు, కానీ సెబీ రిజిస్టర్ కాలేదు.
- ఏ అధికారిక వెబ్‌సైట్‌లోనూ జాబితా చేయబడని పథకాలను ప్రమోట్ చేస్తారు.
- మీ అభిమానాన్ని గెలుచుకోవడానికి ఎన్నో అవసరంలేని ప్రశంసలను మరియు వాగ్దానాలను ఉపయోగిస్తారు.



**రాము బాబాయ్**

- పెట్టుబడి సలహా సంస్థలో పనిచేస్తున్నారు.
- సెబీ రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు అతని ఐడీ కార్డును మీకు చూపిస్తారు.
- మీ వ్యక్తిగత మరియు ఆర్థిక లక్ష్యాల గురించి చర్చిస్తారు
- అవాస్తవిక లాభాల వాగ్దానాలు చేయరు

**జవాబు:** అవును, రాము బాబాయే సరైన సమాధానం. నిజమైన సలహాదారులు తమ అర్హతల వివరాలను స్పష్టంగా అందిస్తారు; మోసగాళ్లు మాత్రం తప్పుడు పథకాలు అమ్మడానికి పొగడ్తలు మరియు ఇతర చతురతలను ఉపయోగిస్తారు.